రారండోయ్ వేడుక చూద్దాం !

ద్వారకా తిరుమల వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ సంబరం అంబరాన్నంటుతోంది. స్వామివారి కల్యాణం వీక్షించేందుకు రావాలంటూ ఇంద్రాది అష్టదిక్పాలకులు, సర్వ దేవతలు, దేవగణాలను ఆహ్వానిస్తూ ఆదివారం అర్చకులు వేద మంత్రోచ్చరణలతో ధ్వజారోహణ నిర్వహించారు. కాళీయమర్ధనుడిగా శ్రీవారు ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు.

-ద్వారకా తిరుమల 7



కాళీయమర్దనుడి అలంకరణలో దర్శనమిచ్చిన చిన వెంకన్న



ధ్వజపటానికి హారతిస్తున్న అర్చకులు

వైభవంగా కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి కల్యాణం

కాళ్ల (ఉండి), మే 19: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఆదివారం స్వామివారి ఆలయం వద్ద అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నిత్యోపాసన, బలిహరణ, అమ్మవార్లకు అష్టోత్తర శత గులాబీ పుష్పార్చన నిర్వహించారు. మేళతాళాలతో గరుడ వాహనంపై స్వామివారి గ్రామసేవ అనంతరం రాత్రి 7.30 గంటలకు పాంచరాత్ర ఆగమ ప్రకారం కొండూరి వెంకట రమణాచార్యులు, దేవస్థానం వేద పండితుడు అనిపెద్ది ఫణికుమార్ శర్మ, ప్రధాన అర్చకులు సింహాద్రి అప్పలాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. గ్రామస్థులతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో భక్తుల విచ్చేసి కల్యాణం తిలకించారు. ఈవో అరుణకుమార్, సిబ్బంది పర్యవేక్షించారు.



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



భీమవరం ఇందిరమ్మ కాలనీలో తనిఖీ చేస్తున్న సీఐ అడబాల శ్రీను

జిల్లా అంతటా హై అలర్ట్

పల్నాడు, తిరుపతి జిల్లాల్లో అల్లర్ల నేపథ్యంలో ముందస్తు చర్యలు

అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో కార్డన్ సెర్చ్

భీమవరం క్రైం, మే 19 : సార్వత్రిక ఎన్నికలు అనంతరం రాష్ట్రంలోని పల్నాడు, తిరుపతి జిల్లాల్లో జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు అలర్ట్ అయ్యారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో జిల్లాలో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. కొత్తవారు ఉంటే వారికోసం ఆరా తీస్తున్నారు. అనుమానిత వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. మారణాయుధాలు, పెట్రోల్, రాళ్ళు వంటివి నివాసాల్లో ఉన్నాయా అంటూ తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటికే బాటిళ్ళలో పెట్రోల్ పోయరాదంటూ పెట్రోల్ బంకల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలైన భీమవరంతో పాటు తాడేపల్లిగూడెం, నర్సాపురం, తణుకు వంటి ప్రాంతాల కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తున్నారు.ఎన్నికల అనంతరం విష్ణు కళాశాల, ఎస్ఆర్ కెఆర్ కళాశాలల్లో ఈవీఎంలు భద్రపరచడంతో అక్కడ మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు భీమవరం డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి తెలిపారు.



సమావేశమైన మూడు గ్రామాల రైతులు

ఏం చేద్దాం..?

కలెక్టర్‌తో నేడు రైతుల సమావేశం

నరసాపురం రూరల్, మే 19: గ్రామాల్లోని పంట భూముల గుండా ఓఎన్‌జీసీ పైప్‌లైన్లు వేయడంపై రెండు రోజుల నుంచి రైతులు, అధికారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. న్యాయం చేసిన తరువాతే పనులు చేపట్టాలని రైతులు భీష్మించారు. చివరికీ కలెక్టర్ జోక్యం చేసుకుని సోమవారం రైతులు, ఓఎన్‌జీసీ అధికారులతో చర్చిస్తామని మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. వైఎస్‌పాలెం మర్లమ్మ ఆలయం ప్రాంగణంలో ఆదివారం రుస్తుంబాద, సీతారాంపురం, వైఎస్‌పాలెం గ్రామాలకు చెందిన రైతులు సమావేశమయ్యారు. గ్రామాలు, పంట పొలాలు గుండా కాకుండా మరోమార్గం ద్వారా పైప్‌లైన్ వేసేలా చూడాలని గ్రామాలకు చెందిన రైతులు సమావేశమై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అందరం ఒకే మాటపై ఉండి పైప్‌లైన్ ద్వారా నష్టపోతున్న రైతులకు న్యాయం జరిగేలా కలెక్టర్‌తో చర్చించుకుందామని తీర్మానించారు. మరోవైపు ఎటువంటి ఆందోళనలు జరగకుండా గ్రామంలో భారీ బందోబస్తు నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసరావు, పాలకొల్లు సీఐ కె.సతీష్, కె.హరికృష్ణ, కె.గురవయ్య పర్యవేక్షించారు. సమావేశంలో వైఎస్ హరి,ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, వాసు, రాంబాబు, లోకేష్, మాణిక్యం, రాజు తదితరులు పాల్గొన్నారు

అంపశయ్యపై పంచాయతీలు

ఆర్థిక సంఘం నిధుల కోసం పంచాయతీలు ఎదురు చూస్తున్నాయి. ఖజానాలో సొమ్ములు లేక విలవిల్లాడి పోతున్నాయి. వేసవిలోనే మంచి నీటి పనులు పూర్తి చేయాలి. ఫిల్టర్ బెడ్‌లు, పైపులైన్ల మరమ్మతులు చేపట్టాలి. డ్రైనేజీలలో సిల్ట్ తొలగించాలి. పారిశుధ్య సిబ్బందికి వేతనాలు ఇవ్వాలి. ఇవన్నీ నెరవేరాలంటే ఆర్థిక సంఘం నిధులే దిక్కు.



ఆర్థిక సంఘ నిధుల కోసం ఎదురుచూపు

ఎన్నికల ముందు ప్రభుత్వం హడావుడి
నిధులు ఇచ్చేస్తామంటూ జీవోలు
సర్పంచ్‌లను మభ్యపెట్టే ప్రయత్నం
ఎన్నికలు ముగిసినా నిధులు ఇవ్వని వైనం

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో నేరుగా పంచాయతీ ఖాతాల్లోనే నిధులు జమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండు విడతలుగా నిధులు జమ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా రూ 950 కోట్లు బకాయి పడింది. జిల్లాకు రూ.50 కోట్లు చెల్లించాలి.ఎన్నికల ముందు ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేసింది. ఎన్నికలు ముగిసి పోయాయి. ఇప్పటికి పైసా నిధులు ఇవ్వలేదు. మూడు నెలలు క్రితం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కిన సంక్షేమ పథకాలకు మాత్రమే లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో సొమ్ములు జమ చేస్తున్నారు. వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, విద్యాదీవన సొమ్ములు విడుదల అవుతున్నాయి.

కాంట్రాక్టర్లపై మోజు

సంక్షేమ పథకాలు ఇతర అవసరాల కోసం ప్రభుత్వం అప్పులు తీర్చింది. వాటితో ఆర్థిక సంఘం నిధులు కూడా మంజూరు అవుతాయని పంచాయతీలు ఆశించాయి. అందుకు భిన్నంగా ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తుంది. బకాయిలు విడుదల చేస్తుంది. ప్రభుత్వం మారినట్లయితే తమ వారే దెబ్బతింటారని ముందుచూపు ప్రదర్శిస్తుంది. అధికార పార్టీ నేతలకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లకు బిల్లులను ముందుగా చెలిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, మున్సిపాలిటీలలో కోట్ల రూపాయిల బిల్లులు మంజూరైపోతున్నాయి.అంతే తప్ప పంచాయతీలకు ఇవ్వాల్సిన ఆర్థిక సంఘం నిధులపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

విద్యుత్త్ కోతలతో ఇబ్బందులు

పంచాయతీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేదు జ్ఞాపకాలు మిగిలాయి. గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు. కనీసం మౌలిక వసతులను కల్పించలేకపోయారు. విద్యుత్త్ బిల్లులు చెల్లించలేని నిస్సహాయస్థితిలో పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. జిల్లాలో 405 పంచాయతీలు ఉన్నాయి. ప్రతీ పంచాయితీకి ఏదో ఒక సమస్య వెంటాడుతూనే ఉంది. కేంద్ర ప్రభుత్వం 2021-22 నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులను కేటాయిస్తున్నది. తొలి ఏడాది వీటిని ప్రభుత్వమే దారి మళ్లించింది. తరువాత పంచాయతీలకు సంబంధించిన విద్యుత్ బిల్లులు చెల్లిం చినట్లు ప్రకటించింది. నిధులు దారి మళింపును పసికట్టిన కేంద్రం నేరుగా పంచాయతీ ఖాతా లలోనే ఆర్థిక సంఘం సొమ్ములను జమ చేయాలని ఆదేశించింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చింది. ఫలితంగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి నిధులు నేరుగా పంచాయతీ ఖాతాలలో జమయ్యాయి. వాటిని కూడా పీడీ ఖాతాలో వేయాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. పంచాయతీలు గగ్గోలు పెట్టడంతో వెనక్కి తగ్గింది. అయినా 50 శాతం నిధులను విద్యుత్ బిల్లు లకు చెల్లించాలని షరతు పెట్టింది. అలా చేస్తేనే ఇతర బిల్లులు మంజూరు చేయాలని సబ్ ట్రజరీలకు ఆదేశాలు ఇచ్చింది. ఇలా పరోక్షంగా పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వమే ఆజమాయిషీ చేసింది. తప్పని పరిస్థితులలో పంచాయితీలు 50 శాతం ఆర్థిక సంఘం నిధులను విద్యుత్త్ బిల్లులకు జమ చేశాయి. ఏడాది నుండి విద్యుత్త్ బిల్లులు కట్టలేని పరిస్థితిలో పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కున్నాయి. మేజర్ పంచాయితీలు కటకట లాడిపోయాయి. విద్యుత్త్ శాఖ పంచాయతీలపై కొరడా ఝులిపించింది. గ్రామాలకు విద్యుత్త్ సరఫరా నిలిపివేసింది. పంచాయతీ కార్యాలయాలకు కోతలకు విధించింది. సొమ్ములు చెల్లిస్తేనే విద్యుత్త్ సరఫరా పునరుద్ధరించింది. పంచాయితీ రాజ్ వ్యవస్థలో ఇటువంటి అవమానాలు ఎప్పుడూ ఎదుర్కో లేదంటూ సర్పంచ్‌లు , కార్యదర్శులు తీవ్ర ఆవేదన చెందారు.



అధికార పార్టీలోనూ అసంతృప్తి

పంచాయతీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కనీస గౌరవం లేకుండా చేసేసారని అధికార పార్టీ సర్పంచ్‌లే కస్సుబుస్సు మంటున్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రతీ సచివాలయానికి రూ.20 లక్షల వంతున కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రభుత్వం బిల్లులు ఇవ్వదన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు పనులు చేపట్టలేదు. సర్పంచ్‌లు అధికారం చేపట్టిన తొలిరోజులలో ఉత్సాహంతో పనులు చేసేశారు. వాటి బిల్లులను ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేసింది. సర్పంచ్‌లు అప్పుల పాలయ్యారు. చివరి ఏడాదిలో సచివాలయాలకు నిధులు కేటాయించినా సర్పంచ్‌లలో నిరుత్సాహం అలుముకుంది. ప్రభుత్వంపై విశ్వసనీయత సన్న గిల్లింది. సర్పంచ్‌లు కూడా పనులు చేపట్టేందుకు విముఖత చూపారు. దాంతో ఆపనులు కూడా సాగలేదు. ఎన్నికలు పూర్తయ్యాయి. ఇక తాము చేసిందేమీ లేదంటూ అధికార పార్టీ సర్పంచ్‌లు తీవ్ర అసంతృప్తిలో కూరుకుపోయారు. తెలుగుదేశం, జనసేన ప్రాతినిధ్యం వహించే పంచా యతీలకు ఎంపీ రఘురామకృష్ణంరాజు తన ఎంపీ నిధులు కేటాయించారు. ఆ పంచాతీయలలో పనులు జరిగాయి. నర్సాపురం పార్లమెంట్ పరిధిలోనే ఎంపీ రఘురామ కృష్ణరాజు తన ఎంపీ నిధుల నుంచిఇ రూ.20 కోట్లు వెచ్చించారు.రహదారులు, డ్రైనేజీలు, కమ్యునీటి హాల్స్ నిర్మించారు. అధికార పార్టీ సర్పంచ్‌లకు ఆ వెసులుబాటు కూడా లేకుండా పోయింది.

పారిశుధ్యానికీ ఇక్కట్లే

నిధులు లేకపోవడంతో పంచాయతీలో ఇంటింటా చెత్త సేకరణ నిలిపివేశాయి. తెలుగుదేశం హయాంలో పారిశుధ్య పనులకు ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేశారు. దీనివల్ల పారిశుధ్య నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది తలెత్తలేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకానికి కష్టకాలం దాపురించింది. సక్రమంగా నిధులను ఉపయోగించుకోలేక పోయారు. పంచాయతీలకు ఉపాధి నిధులు కూడా రాకుండా పోయాయి. పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేకపోయారు. సిబ్బంది నిధులకు దూరం అయ్యారు. జిల్లా లోని మైనర్ పంచాయితీలలో చెత్త సేకరణ నిలిచిపోయింది. ప్రభుత్వం దీన్ని కూడా పట్టించుకోవడం లేదు. ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయడం లేదు.

మరో 20 రోజులే గడువు

వేసవిలోనే పంచాయితీలు పనులు చేపడతాయి. ప్రధానంగా మంచినీటి పనులు చేపడ తాయి. ఫిల్టర్ బెడ్‌లు పనులు పూర్తి చేస్తారు. ఒకప్పుడు గ్రామీణ నీటిపారుదల శాఖ కు నిధులు కేటాయించేవారు. ఆ నిధులతోనే పంచాయితీలలోనూ మంచినీటి వసతులు కల్పించే వారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ నీటి పారుదల శాఖ కూడా నిధులు కేటాయించలేదు. పంచాయతీలంటే చిన్న చూపు చూసింది. మరో 20 రోజులు గడువు మాత్రమే ఉంది. ఈ లోగానే మంచినీటి పనులు పూర్తిచేయాలి లేదంటే వర్షాకాలంలో రక్షిత మంచినీరు ఇవ్వడానికి పంచాయితీలు తిప్పలు పడాల్సి వస్తుంది. ఆర్థిక సంఘం నిధులు వస్తే పనులు చేపడదామంటూ సర్పంచ్‌లు అందరూ ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది.

గాడి తప్పిన వ్యవసాయం

భీమవరం ప్రాంతంలో రోడ్ల పక్కన ఇంకా రాశులుగా ఉన్న ధాన్యం



సార్వా పంట ప్రణాళిక ఏది..?
దాళ్వా ఇంకా ముగియలేదు
మెట్టలో 70 బస్తాలు.. డెల్టాలో 40 బస్తాలు
దిగుబడులు కోల్పోతున్న రైతన్నలు



భీమవరం రూరల్, మే 19 : సాగు గాడి తప్పింది..అన్నదాత అయోమయంలో ఉన్నాడు. ప్రకృతి వైపరీత్యాలకు దొరికిపోవడం.. దిగుబడులు పడిపోవడంతో రైతు కుదేలవుతున్నాడు. ఏప్రిల్ నెలాఖరుతో దాళ్వా పంట మాసూళ్ల ముగియాల్సి ఉండగా మే నెలలో కూడా కొనసాగడం వల్ల అకాల వర్షాలకు రైతులు చిక్కారు. జిల్లాలో ఇంకా వరి చేలు కోత కోయాల్సి ఉండగా సుమారుగా 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాసులుగా ఉంది. పదిరోజులు నుంచి వీరవాసరం తదితర మండలాలలో సంచులు సరిపడ అందకపోవడం వల్ల రాసులుగా ఉన్నాయని రైతులు అంటున్నారు. ఉపరితల అవర్తనం కారణంగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం భద్రపరుచుకోవడంలో రైతులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. గడిచిన సార్వా పంటలోను సాగు ఆలస్యం అవడంతో మిచౌంగ్ తుఫాన్‌కు దొరికిపోయారు. పంట మాసుళ్ళలో రైతులు నానా అవస్థలు పడ్డారు. చాలాప్రాంతాల్లో మాసూళ్ల చేయడానికి పెట్టిన డబ్బులు వచ్చిన పంట అమ్మినా సరిపోలేదు. ఎకరానికి పది బస్తాలలోపే దిగుబడి రావడంతో ఎకరానికి 20 వేలుపైగా నష్టం వాటిల్లింది. ఆ లెక్కన జిల్లాలో 50 వేల హెక్టార్‌లలో పంట నష్టం వాట్లింది. 31,308 మంది రైతులు పంట నష్టపోయారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరానికి 6 వేలు అందిస్తామని అది నెలరోజుల్లో ఇస్తామని చెప్పింది. ఇప్పటికీ సొమ్ము రైతుల ఖాతాలలో వెయ్యకపోవడం రైతులు మరింత అప్పులలోకి కూరుకుపోయారు.

భూసార పరీక్షలు లేనట్టేనా ?

ఒక పంట ముగిశాక మరో పంట ప్రణాళిక చేసుకోవడం వ్యవసాయంలో రైతులు పాటించే విధానం. వచ్చే సార్వా పంటకు పంట భూమి సారం ఎంత.. ఏ ప్రాంతంలో ఏ భూమి ఎంత సారంలో ఉంది.. ఎంత ఎరువులో ఉంది అనే విషయం తెలుసుకోవడానికి దాళ్వా పంట విరామం తరువాత భూసార పరీక్షలు నిర్వహిస్తారు.అలాంటిది ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఎక్కడా పరీక్షలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇంకా దాళ్వా పంట మాసూళ్ల జరగడం వలన ఆ ప్రాంతాలలో భూసార పరీక్షలు కష్టం. దీంతో ఈసారి భూసార పరీక్షలు లేనట్టే అనిపిస్తున్నది.

సార్వా పంట ప్రణాళిక ఏది ?

దాళ్వా పంట మాసూళ్ల ఆలస్యం అయినప్పటికీ దాళ్వా పంట మరో 25 రోజులలో ప్రారంభం కావాల్సిందే. ఇలాంటి తరుణంలో విత్తనాల ఏర్పాటు, కాలువల ఆధునికీకరణ వంటి పనులు ప్రభుత్వం చేయాల్సి ఉంది. అలాంటివి ఎక్కడా కనిపించడం లేదు. ఏప్రిల్ 20వ తేదీన కాలువలలో నీటి విడుదల ఆపివేయాలి. అలాంటిది మే 10 వరకు కూడా కాలువల నుంచి నీరు వస్తూనే ఉంది. అయితే ఇంత ఆలస్యంగా కాలువలు కట్టడం వల్ల గతంలోలాగా జూన్ 1న కాలువలు నీరు వదులుతారా లేదా అని సందేహాలకు దారితీస్తుంది. అలా నీరు వదలకపోతే సార్వా సాగు వెనక్కి వెళ్ళిపోతుంది. మే నెలలో కాలువల నుంచి నీరు రావడం రైతులలో కొత్త సందేహాలకు దారి తీసింది. ఎలా చూసినా సార్వా ప్రణాళిక ప్రభుత్వానికి ఉందా అనే ప్రశ్నలే కనిపిస్తున్నాయి.

పంట ప్రణాళిక ఆలస్యం..దిగుబడికి దెబ్బ

వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సాగులో ప్రణాళిక లోపించింది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఉన్నట్లుగా జూన్ నెలలో సార్వా నారుమడులు, నవంబర్ నెలలో దాళ్వా నారుమడులు వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించడం,అధికారులు రైతులకు సమాచారాన్ని మైకుల ద్వారా, బ్యానర్‌ల ద్వారా తెలియజేసేవారు. అలాంటిది నాట్లు సమయంలో నారుమడులు, మాసుళ్ళు సమయంలో ఇంకా ఈనిక దశలోనే చేలు ఉండటం దిగుబడి భారీగా పడిపోవడానికి కారణంగా నిలిచింది. దీంతో పాటు దాళ్వా పంట అకాల వర్షాలకు దొరికే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఏడాది నెల క్రితం పంట మాసుళ్ల అయిన మెట్ట తాడేపల్లిగూడెం, ఆ పరిసర ప్రాంతాల్లో ఎకరానికి 70 బస్తాలు, ఆపైన దిగుబడి వచ్చింది. డెల్టా ప్రాంతంలోని నర్సాపురం, వీరవాసరం, భీమవరం, కాళ్ళ, పాలకోడేరు తదితర మండలాలలో ఇటీవల దిగుబడి చూస్తే 45 నుంచి 50 బస్తాలలోపే పడిపోయింది. ముందస్తు సాగులో ఏకంగా 20 బస్తాల దిగుబడి తేడా కనిపించింది. ఆ లెక్కన నిబంధనల ప్రకారం సాగు చేస్తే దిగుబడి ఎలా ఉంటుందనేది ఈ పంటలోనే తేలింది. ప్రభుత్వం తీరుతో దిగుబడులు తగ్గిపోతున్నాయి.

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి

కలెక్టర్, ఎన్నికల అధికారి సుమిత్ కుమార్



భీమవరం టౌన్, మే 19 : సాధారణ ఎన్నికలలో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎటువంటి లోటుపాట్లకు తావీయరాదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆదివారం సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద రెయిన్ ప్రూఫ్ టెంట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక సంఖ్యలో లెక్కింపు కేంద్రాల వద్దకు వివిధ పార్టీల కార్యకర్తలు, ప్రజలు చేరుకొనే అవకాశం ఉన్నందున భారీ వాహనాలను అనుమతించకుండా దారి మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు కలిగిన వ్యక్తులను మాత్రమే అనుమతించాలన్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ వద్దనే కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలుత ఈవీఎంలను కౌంటింగ్ రూములకు షిఫ్ట్ చేసి కౌంటింగ్ ప్రారంభిస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు ప్రత్యేక టేబుల్‌లను ఏర్పాటు చేసి తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపును పూర్తి చేస్తామన్నారు. కౌంటింగ్ సెంటర్‌లో ప్రతి నియోజకవర్గానికి మూడు టేబుల్స్ ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన సిబ్బంది విధులు కేటాయింపునకు మూడు ర్యాండమైజేషన్లు నిర్వహించి టేబుల్ వైజ్ సిబ్బందిని మూడో ర్యాండమైజేషన్లో ఎంపిక చేస్తామన్నారు.వీరిలో కౌంటర్ సూపర్‌వైజర్స్, మైక్రో అబ్జర్వర్లు, కౌంటర్ అసిస్టెంట్‌లు ఉంటారని తెలిపారు. వీరందరికీ గుర్తింపు కార్డులను జారీ చేస్తామని, అలాగే సంబంధిత రాజకీయ పార్టీల ఏజెంట్లకు కూడా గుర్తింపు కార్డులను జారీ చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రవేశించే వారికి సెల్‌ఫోన్ అనుమతి ఉండదని, ముందుగానే సెల్‌ఫోన్ డిపాజిట్ చేసి రసీదు పొందాలని తెలిపారు. జూన్ 4 ఉదయం ఎనిమిది గంటలకు ఓట్లు లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి రౌండ్‌కు లెక్కింపు వివరాలను డిస్‌ప్లే బోర్డు నందు ప్రదర్శించడంతోపాటు, ఎన్ కోర్ నందు అప్డేట్ చేస్తామన్నారు. లెక్కింపు పూర్తయిన అనంతరం ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి సీల్ వేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు, ప్రజలు ఓట్లు లెక్కింపు సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు.

క్రైం కార్నర్

లారీ దిగుతూ కిందపడి డ్రైవర్ మృతి



ఆకివీడు, మే 19: డ్రైవర్ లారీ దిగుతూ కిందపడి చనిపోయిన సంఘటన ఆకివీడులో చోటుచేసుకుంది. ఆకివీడు రైస్‌మిల్లు నుంచి లారీ డ్రైవర్ బండి కిషోర్ (38) తణుకు నుంచి నూకలు లోడ్‌ను శనివారం రాత్రి తీసుకువెళ్తున్నాడు. సీఎం హైస్కూ ల్ చూట్ మెమోరియల్ హైస్కూల్ దగ్గరకు వచ్చే సరికి కిషోర్‌కు కడుపులో తిప్పుతుండడంతో లారీ ఆపి కింద దిగుతుండగానే పడిపోయాడు. దీనికి ముందు మరో లారీ వెళ్తుండగా ఆ డ్రైవర్ చూసి లారీ యజమానికి ఫోన్ చేసి స మాచారం అందించాడు. భీమవరంలో పోస్టుమార్టం చేశారు. కిషోర్ భార్య రామలక్ష్మి ఆదివారం చేసిన ఫిర్యాదు మేర ఎస్‌ఐ బత్తిన నాగబాబు కేసు నమోదు చేశారు.

డ్రైయిన్‌లో దూకి యువకుడి ఆత్మహత్య

భీమవరం క్రైం, మే 19 : భీమవరం ప్రకాశంచౌక్ సెంటర్ వద్ద ఉన్న పెద్ద వంతెనపై నుంచి ఒక యువకుడు యనమదుర్రు డ్రైయిన్‌లోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించి భీమవరం వన్‌టౌన్ ఎస్‌ఐ మాణిక్యమ్మ తెలిపిన వివరాల మేరకు మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామానికి చెందిన కురసా నాగశ్రీను (28) కాళ్ల మండలం సీసలి గ్రామంలోని ఒక రొయ్యల కంపెనీలో పని చేస్తున్నాడు. రోజులాగానే ఈ నెల 15వ తేదీన విధులకు వెళ్లాడు. సాయంత్రం బంధువులకు ఫోన్ చేసి తాను యనమదుర్రు డ్రైయిన్‌లో దూకి చనిపోతున్నానని ద్విచక్ర వాహనాన్ని ప్రకాశంచౌక్ సెంటర్‌లోని టీ షాపు వద్ద పెడుతున్నాని చెప్పి ఫోన్ పెట్టేశాడు. వెంటనే బంధువులు వచ్చి చూసేసరికి ద్విచక్రవాహనం కనబడింది. నాగశ్రీను ఆచూకి లభ్యం కాలేదు. దీంతో 16వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ నెల 18వ తేదీ సాయంత్రం లాంచీల రేవు వద్ద గుర్రపుడెక్కలో నాగశ్రీను మృతదేహం లభ్యమైనట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతిని బావ బళ్ల వెంకటరత్నం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఏలూరు క్రైం, మే 19 : ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో వట్లూరు సమీపంలోని సీఆర్ఆర్ మహిళా కళాశాల సమీపంలో రైలు పట్టాలపై గుర్తు తెలియని మృత దేహం ఉన్నట్లు రైల్వే ఎస్‌ఐ డి.నరసింహారావుకు ఆదివారం సమాచారం అందింది. దీంతో తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు, 5.4 ఎత్తు, ఛామనచాయ శరీరంతో ఉన్నాడు. మృతుడు ముదురు గులాబీ రంగు పొట్టి చేతుల టీ షర్టు, నీలం రంగు జీన్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. ఏదైనా రైలు నుంచి జారిపడి మృతి చెంది ఉంటాడని ప్రాథమికంగా భావిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహనికి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఎస్‌ఐ సెల్ నెంబర్ 95020 97672కు సమాచారం అందించాలని కోరారు.

ఘర్షణలో ఇద్దరికి గాయాలు



గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తున్న స్థానికులు

కామవరపుకోట, మే 19: గుంటుపల్లి పంచాయతీ కంఠమనేనివారిగూడెంలో శనివారం రాత్రి రాజకీయల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. ఈ సంఘటనలో అదే గ్రామానికి చెందిన గెడ్డం రవితేజ, దొడ్డిగర్ల మంగరాజుకు గాయాల య్యాయి. గాయపడిన వారిని స్థానికులు చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తడికలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలోని ఒక చెరువు వద్ద పాత కక్షలు నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య వివాదం ఏర్పడింది. మాటమాట పెరగడంతో ఘర్షణ జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. జాలపర్తి రాహుల్, కొమ్మిన రత్నాజి, గద్దె సుభాష్‌లు తమను గాయపర్చినట్లు పోలీసులకు రవితేజ, మంగరాజు తెలిపారు.

పాముకాటుతో మహిళ మృతి

టి.నరసాపురం, మే 19: పాముకాటుకు గురై మహిళ మృతి చెందిన ఘటన పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై డి.దుర్గ మహేశ్వరరావు తెలిపారు. మక్కినవారిగూడెంనకు చెందిన రాజపోయిన రామలక్ష్మి(36)శనివారం పామాయిల్ తోటలోని గింజలు ఏరడానికి కూలికి వెళ్లింది. ఆక్రమంలో ఆమె పాము కాటుకు గురికావడంతో స్థానికులు టి.నరసాపురం పీహెచ్‌సీకి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం చింతలపూడికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. ఈ మేరకు తండ్రి అలా శ్రీరామ్‌మూర్తి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి

పాలకోడేరు, మే 19: గొల్లలకోడేరు గ్రామ శివారు ఏఎస్ఆర్ నగర్‌లో తోట సుష్మిత (33) అనుమానస్పద స్థితిలో ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. గొల్లలకోడేరు గ్రామానికి చెందిన తోట త్రినాధప్రసాద్‌తో మొగల్తూరు మండలం నీటితిప్ప గ్రామానికి చెందిన సుష్మితతో 16 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి 10వ తరగతి, 8వ తరగతి చదువుతున్న ఇద్దరు చిన్నారులు ఉన్నారు. త్రినాధప్రసాద్ ఆర్టీఏ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. తోట సుష్మిత ఆదివారం సాయంత్రం ఫ్యాన్‌కి ఉరివేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. దీంతో భర్త కుటుంబ సభ్యులకు ఉరివేసుకున్న విషయాన్ని తెలియజేశాడు. అదనపు కట్నం కోసమే తన కుమార్తెను అత్తింటి వారు ఇబ్బందులకు గురిచేస్తుండడంతో తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని సుష్మిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పాలకోడేరు పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ఎస్సై నాళం శ్రీనివాసరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేకల దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

కొయ్యలగూడెం, మే 19 : కన్నాయిగూడెంలో మేకలను అపహరిస్తున్న ఆరుగురిని గ్రామస్తులు శనివారం అర్ధరాత్రి పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై విష్ణువర్ధన్ తెలిపిన వివరాల మేరకు కన్నాయిగూడెం గ్రామానికి చెందిన దేవరకొండ మహేష్ ఇంటి వద్ద ఉన్న మేకను యాదవోలు గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు దొంగిలించడానికి ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు మేల్కోని ఆ దొంగలను పట్టుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు అప్పగించగా వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రకృతి సేద్యానికి శ్రీకారం



రైతులకు గోవుల దత్తత దిశగా దేవస్థానం అడుగులు

వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వాడకం వల్ల మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. దీంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించి రసాయనిక ఎరువులకు చెక్‌పెట్టే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యలో సేంద్రీయ సాగు చేసే రైతులను ప్రోత్సహించే దిశగా ద్వారకాతిరుమల దేవస్థానం అడుగులు వేస్తోంది. శ్రీవారి గోసంరక్షణ శాలలో ఉన్న గోవులను రైతులకు దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ద్వారకాతిరుమల, మే 19 : కలుషిత రసాయన క్రిమి సంహారక మందులు కలవని ఆహార పదార్థాలు ప్రకృతి వ్యవసాయం ద్వారా లభ్యమవుతున్నాయి. దీంతో రైతులు అటుగా దృష్టి సారిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో గో మూత్రం, ఎరువును ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని శేషాచలంపై ఉన్న శ్రీవారి గోసం రక్షణ శాలలో ఉన్న కొన్ని జాతుల గోవులను, గిత్తలను ప్రకృతి సేద్యం చేస్తున్న రైతులకు దత్తత ఇచ్చే కార్యక్రమం తలపెట్టింది.

వీటినే ఇస్తారు

చినవెంకన్న గోసంరక్షణ శాలలో దాదాపు 400 వరకూ వివిధ జాతుల గోవులు, గిత్తలు ఉన్నాయి. ఇందులో పుంగనూరు, కపిల, కాంక్రీట్, గిరి, ఒంగోలు నిమారి, మైసూర్ జాతుల మినహా దేశవాళీ, జెర్సీ జాతులను రైతులకు దత్తత ఇస్తామని ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు తెలిపారు. ప్రస్తుతం దత్తతకు ఇచ్చే రకానికి చెందిన గోవులు 60 వరకూ ఉన్నట్లు చెప్పారు. గతంలోనూ గో దత్తత కార్యక్రమాన్ని ఆలయ అధికారులు తలపెట్టారు. ఇప్పటి వరకూ సుమారు ఆరు వేల గోవులను రైతులకు దత్తత ఇచ్చారు. దేశంలో లంప్‌స్కిన్ వ్యాధి రావడంతో గోవులను దత్తత ఇచ్చే కార్యక్రమాన్ని కొన్నాళ్లుగా నిలిపి వేశారు. మరల ఇటీవల గో ఆధారిత వ్యవసాయం చేసే రైతులకు గోవులను ఇవ్వాలని నిర్ణయించారు. వాటిని సదరు రైతులు పెంచి పోషించాలే మినహా విక్రయించకూడదు. వారు వాటిని పోషించలేని పక్షంలో తిరిగి దేవస్థానానికి ఇచ్చేల్సి ఉంటుంది. దత్తత తీసుకున్న రైతులు ఆవులను సంరక్షిస్తూ వాటి ద్వారా వచ్చే గో మూత్రం, పేడ తదితరాలతో ప్రకృతి వ్యవసాయం చేసి నాణ్యమైన ఉత్పత్తులను అందించాలని అధికారులు చెబుతున్నారు.

దత్తత పొందాలంటే...

రైతులు తమ పొలానికి సంబంధించి పట్టాదారు పాస్‌పుస్తక జిరాక్స్ కాపీలు, రూ.100 స్టాంప్ పేపర్, ఆదార్ కార్డు, రెసిడెన్షియల్ సర్టిఫికేట్ జిరాక్స్, తమ కాంటాక్ట్ నంబర్‌ను ఆలయ కార్యాలయంలో అందజేసి, పేర్లు నమోదు చేసుకోవాలని ఈఓ సూచించారు. ఇలా నమోదు చేసుకున్న వారికి మాత్రమే గోవులను దత్తత ఇస్తామన్నారు.



సకల చరాచర సృష్టికి ఆహ్వానం

ద్వారకాతిరుమల, మే 19: బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవ సంబరాలను వీక్షించేందుకు సకల చరాచర సృష్టికి ఆహ్వానం పలుకుతూ... ఆదివారం రాత్రి జరిగిన ధ్వజారోహణ వేడుక భక్తజనకోటికి కన్నుల పండువైంది. వేదమంత్రోచ్చరణలతో అర్చకులు శ్రీవారి ఆలయ ప్రాకారంలోని ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేశారు. అనంతరం గరుడ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

అంకురార్పణ ఇలా..

సాయంత్రం ఆలయంలో విష్వక్సేనుని ఒక వాహనంపై ఉంచి అలంకరించి, డోలు, సన్నాయి వాయిద్యాల నడుమ అర్చకులు పుట్టమన్నును తెచ్చారు. అంతకు ముందే ఆలయ యాగశాలలో ఏర్పాటు చేసిన పాలికల్లో పుట్టమన్నును పోసి అంకురార్పణ జరిపారు. అనంతరం గరుడపటాన్ని వెండి తొళక్క వాహనంలో ఉంచి ఆ తరువాత ఆలయంలో ధ్వజారోహణను నిర్వహించారు.



భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న అర్చకులు

బ్రహ్మోత్సవాల్లో నేడు

- ఉదయం ఏడు గంటలకు సూర్యప్రభ వాహనంపై తిరువీధి సేవ
- ఉదయం 8.30ల నుంచి భజన సంకీర్తనలు
- రాత్రి ఏడు గంటల నుంచి చంద్రప్రభ వాహనంపై గ్రామోత్సవం
- వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

కిటకిటలాడిన శ్రీవారి క్షేత్రం

ద్వారకాతిరుమల, మే 19 : చిన్న తిరుమలేశుని దివ్యక్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సెలవు రోజు కావడం, బ్రహ్మోత్సవాలు జరుగుతుండడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. అలాగే కొండపై పార్కింగ్ ప్రాంతం కార్లు, ద్విచక్రవాహనాలతో నిండిపోయింది. దాదాపు 15 వేల మందికి పైగా భక్తులు స్వామిని దర్శించుకున్నారు. మూడు గంటలకు పైగా దర్శనానికి సమయం పట్టింది. మధ్యాహ్నం నుంచి రద్దీ కాస్త తగ్గు ముఖం పట్టింది. దర్శనానంతరం స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.



శ్రీవారి అనివేటి మంటపంలో యాత్రికుల రద్దీ

పలు ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్

ఉమ్మడి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆదివారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మరికొన్ని రోజుల్లో ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఆయా జిల్లాల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు.

భీమవరం క్రైం, మే 19 : ఇటీవల ఎన్నికల అనంతరం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జరిగిన హింసాత్మక ఘటనలు నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు ఉన్నతాధికారులు ఆదేశాలు రావడంతో పలు ప్రాంతాలను తనిఖీలు చేస్తున్నారు. భీమవరం మండలం కొవ్వాడపుంత గ్రామంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి రూరల్ పోలీసులు తనిఖీలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి కొత్తవాళ్లు ఎవరైనా ఉన్నారా అలాగే నివాసాల్లో పెట్రోల్, రాళ్లు తదితర వస్తువులు నిల్వ చేశారా అన్న కోణంలో తనిఖీలు చేసి ఆధార్‌కార్డులు పరిశీలించారు. ఈ తనిఖీల్లో రూరల్ ఎస్‌ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

ఆకివీడు : కుప్పనపూడి శివారు తాళ్లకోడ్‌లోని జగనన్న కాలనీలోని ఇళ్లను పోలీసులు జల్లెడ పట్టారు. వారి ఆధార్ కార్డులు పరిశీలించారు. మారుమూల ప్రాంతమైన తాళ్లకోడ్‌లో కార్డన్ సెరర్చ్ నిర్వహించారు. మోటారు వాహనాల గురించి ఆరా తీశామన్నారు. రికార్డులు లేని తొమ్మిది వాహనాలను గుర్తించామని, అయితే తరువాత వాటి పత్రాలు తీసుకొచ్చి వాహనాలు తీసుకెళ్లారన్నారు. వీరి వెంట పోలీసులు సూర్యనారాయణ, మిలట్రీ దళాలు ఉన్నాయి.

పెనుగొండ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నరసాపురం డీఎస్పీ పర్యవేక్షణలో ఆదివారం పెనుగొండ సర్కిల్ పరిధిలోని చెరుకువాడ ఏరియాలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుగొండ సీఐ నక్కా రజనీ కుమార్, ఎస్‌ఐ షేక్ సుభాని మాట్లాడుతూ ఈ తనిఖీలలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 25 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆచంట ఎస్‌ఐ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పెంటపాడు : తాడేపల్లిగూడెం డీఎస్పీ మూర్తి ఆధ్వర్యంలో పెంటపాడులోని ఎస్సీ, బీసీ, కనకసుందర్ కాలనీలలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. మోటర్ సైకిళ్ల రికార్డులు పరిశీలించి రికార్డులు లేకి వాహనాలకు పోలీస్ స్టేషన్‌కి తరలించారు. సీఐ రమేష్, ఎస్‌ఐలు శీలం శంకర్ , సురేష్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: పట్టణం జువ్వలపాలెం, యాగర్లపల్లి ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మాత్తుగా ఇళ్లల్లో సోదాలు చేశారు. ఈ సెర్చ్‌లో ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని మోటారు సైకిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సెర్చ్‌లో పట్టణ ఎస్సైలు జీవీఎస్ ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై సుబ్రహ్మణ్యం, నాగాలాండ్‌కు చెందిన పోలీసులు 80 మంది పాల్గొన్నారు.

మొగల్తూరు : ముత్యాలపల్లి, గెదళ్లవంపు ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నారా లేదా లెక్కకు మించి నగదు ఉందా లేదా సారా, మద్యం ఏమైనా నిల్వ చేశారా వంటి వాటిని ఆరా తీశారు. జిల్లా ఎస్పీ అజిత ఆదేశాల మేరకు డీఎస్పీ జి.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో సుమారు 30 మంది పోలీస్‌లు తనిఖీలు చేపట్టినట్టు ఎస్‌ఐ కె.వెంకట రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ కె.గోవిందరాజు, నరసాపురం రూరల్ ఎస్‌ఐ గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



కొవ్వాడపుంతలో కార్డన్ సెర్చ్ చేస్తున్న పోలీసులు



పెంటపాడులో తనిఖీ చేస్తున్న పోలీసులు

14 రైళ్లు రద్దు

ఏలూరు క్రైం, మే 19 : దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో ట్రాఫిక్ మెయింటినెన్స్ పనులు జరుగుతున్న దృష్ట్యా 14 రైళ్లను రద్దు చేసినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ అధికారులు ప్రకటించారు. వీటిలో ఎక్కువగా ఏలూరు మీదుగా వెళ్లే రైళ్లు ఉన్నాయి.

రైలు నం.	ఫ్రం	టు	రద్దయిన తేదీలు
07466	రాజమండ్రి	విశాఖపట్టణం	ఈ నెల 26 నుంచి జూన్ 4 వరకు
07467	విశాఖపట్టణం	రాజమండ్రి	ఈ నెల 26 నుంచి జూన్ 4 వరకు
17219	మచిలీపట్టణం	విశాఖపట్టణం	ఈనెల 27 నుంచి జూన్ 3 వరకు
17220	విశాఖపట్టణం	మచిలీపట్టణం	ఈనెల 28 నుంచి జూన్ 4 వరకు
17240	విశాఖపట్టణం	గుంటూరు	ఈ నెల 28 నుంచి జూన్ 4 వరకు
17239	గుంటూరు	విశాఖపట్టణం	ఈ నెల 27 నుంచి జూన్ 3 వరకు
17243	గుంటూరు	రాయగడ	ఈ నెల 27 నుంచి జూన్ 3 వరకు
17244	రాయగడ	గుంటూరు	ఈ నెల 28 నుంచి జూన్ 4 వరకు
12861	విశాఖపట్టణం	మహబూబ్‌నగర్	ఈ నెల 19 నుంచి జూన్ 3 వరకు
12862	మహబూబ్‌నగర్	విశాఖపట్టణం	ఈ నెల 20 నుంచి జూన్ 4 వరకు
22702	గుంటూరు	విశాఖపట్టణం	ఈ నెల 27 నుంచి జూన్ 4 వరకు
22701	విశాఖపట్టణం	గుంటూరు	ఈ నెల 27 నుంచి జూన్ 4 వరకు
17249	తిరుపతి	కాకినాడ టౌన్	జూన్ 3 వరకు
17250	కాకినాడ టౌన్	తిరుపతి	జూన్ 4 వరకు

ప్రశాంతంగా ఏపీఈఏపీసెట్

ఏలూరు రూరల్, మే 19: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, సెరికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లకు ఏపీ సెట్‌లో భాగంగా శనివారం ఇంజనీరింగ్ విభాగంలో పరీక్షలు నిర్వహించారు. ఏలూరులోని సీఆర్ఆర్ ఇంజనీరింగ్, రామచంద్రా ఇంజనీరింగ్, సిద్ధార్థ ఫెస్ట్ కళాశాలలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. జేఎన్‌టీయూ కాకినాడ పర్యవేక్షణలో ఈ నెల 23వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ప్రతి రోజూ రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగుతున్నాయి. ఆదివారం పరీక్షకు 481 మంది విద్యార్థులకు గాను 467మంది హాజరు అయ్యారు. 14 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసెట్ పరీక్షలకు 200 మందికి 193 మంది, పెదతాడేపల్లి వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో 250 మందికి 248 మంది పరీక్షకు హాజరయ్యారు.

భీమవరం : ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 175కి 168 మంది, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 150కి 146 మంది విద్యార్థులు ఎంసెట్ పరీక్షకు హాజరయ్యారు. విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్షా కేంద్రంలో 100కి 97, నర్సాపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 156కి 153 విద్యార్థులు పరీక్ష రాశారు.

అలరించిన నాటికల పోటీలు

రెండో రోజు మూడు నాటికల ప్రదర్శన

ముగ్ధులైన ప్రేక్షకులు



అనూహ్యం నాటికలోని ఒక సన్నివేశం

భీమవరం అర్బన్, ఏప్రిల్ 19 : కళారంజని నాటక పరిషత్ ఆధ్వర్యంలో భీమవరంలోని శ్రీసోమేశ్వర, జనార్ధనస్వామి ఆలయ ప్రాంగణంలో రెండో రోజు ఆదివారం రాత్రి మూడు నాటికలు ప్రదర్శించారు. నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది దశరధీ శ్రీనివాస్, నల్లం వెంకట కృష్ణ నాగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి మల్లుల సీతారామ ప్రసాద్, మెంటే పూర్ణ చంద్రరావు, ఈ పోటీలను పర్యవేక్షించారు..

'అనూహ్యం'

తల్లిదండ్రులు వారసత్వ సంపదను, కష్టార్జితాన్ని కొడుకులు హక్కుల పేరుతో దక్కించుకోని అనుభవించాలని చూస్తున్నారని రచయిత తాళాబత్తుల వెంకటేశ్వరరావు 'అనూహ్యం' నాటిక ద్వారా వివరించారు. కష్టించి పనిచేసి స్వయం కృషితో అభివృద్ధి చెందాల్సిన కొందరు కన్నబిడ్డలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహిస్తున్నారని సోమరితనంతో అడ్డదారుల్లో డబ్బు, ఆస్తుల్ని చేజిక్కించుకోవడం కోసం సరికొత్త వ్యూహాలతో తల్లిదండ్రులను ఏలా మోసం చేస్తున్నారో వివరించిన పాలకోల్లు వారి నాటిక 'అనూహ్యం', నాటికకు దర్శకత్వం కత్తుల రామమోహన్‌రావు, నిర్వహణ గుడాల హరిబాబు కాగా, నటులు ఎంవీ రాజర్షి, ఎస్.జ్యోతిరాణి, మాదిరెడ్డి శ్రీనివాస్, ఎస్.మాదవి, బి.శ్యామ్‌శేఖర్, తాళాబత్తుల వెంకటేశ్వరావు, గుడాల హరిబాబు తమ నటనతో ప్రేక్షులను అలరించారు.

'క్షేత్రం'

రైతులు తమ క్షేత్రంలో పంట పండించకపోతే మానవజాతికి తిండి ఉండదని తెలియజేసిన ఆరాధన ఆర్ట్ గుంటూరు వారి 'క్షేత్రం' నాటిక రెండో ప్రదర్శన. మానవ మనుగడకు వ్యవసాయం ఎంతో ముఖ్యమని అటువంటి వ్యవసాయ క్షేత్రాలను కాపాడుకుందాం. ఆడపిల్లలను బతకనిద్దాం బతికించుకుందాం అని చెప్పే నాటిక 'క్షేత్రం' రచన ఆకురాతి, శిల్పా, దర్శకత్వం జీవీ మనోహర్ వహించారు.

'మలిసంధ్య'

భర్తలేని జీవితం భార్యకు, భార్యలేని జీవితం భర్తకు నరక ప్రాయమవుతుందని.. వారిద్దరిలో ఎవరు ముందు వెళ్లి పోయిన ఉన్నవాళ్ల శేష జీవితాన్ని ప్రశాంతంగా ఎలా బతకాలో తెలియజేసిన మూడో నాటిక అనకాపల్లి వారి 'మలిసంధ్య'. ములకధ జీఎస్ లక్ష్మి, నాటకీకరణ గోవిందరాజుల నాగేశ్వరరావు, దర్శకత్వం పి.ముత్యాలరావు వహించారు.

నృత్యోత్సవం

తాడేపల్లిగూడెం రూరల్, మే 19: తాడేపల్లిగూడెంలోని బీవీఆర్ కళా కేంద్రంలో జాతీయ సాంస్కృతిక శాఖ (న్యూఢిల్లీ) సహకారంతో 31వ జాతీయ స్థాయి ఉగాది ఆహ్వాన నాటికల పోటీలు, నృత్యోత్సవాలు ఆదివారం రెండో రోజు కొనసాగాయి. కళాకారులు తమ నృత్య ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ నెల 25వ తేదీ వరకూ కొనసాగే ఈ పోటీలను కళా కేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల రామారావు పర్యవేక్షించారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

'ఉద్యోగుల సొమ్ము దోచేసిన ప్రభుత్వం'

భీమవరం రూరల్, మే 19 : ప్రభుత్వ ఉద్యోగుల సొమ్మును వారికే తెలియకుండా వారి ఖాతాల నుంచి దొంగిలించిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల రాష్ట్ర చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ అన్నారు. భీమవరంలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ భవనంలో ఆదివారం సాయంత్రం భీమవరం ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల సంఘం ఐక్య వేదిక సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సూర్యనారాయణ మాట్లాడుతూ తమ ఖాతాల నుంచి ఏకంగా రూ.ఐదు కోట్లు ప్రభుత్వం కాజేసిందని ఇటువంటి దారుణమైన పరిస్థితి ఎన్నడూ చూడలేదన్నారు. తాను నేరుగా ఆరోపణ చేసినా ప్రభుత్వం ఇంత వరకు సొమ్ము గురించి ఉద్యోగులకు సమాధానం చెప్పలేదన్నారు. గతంలో ఈ ఆర్థికపరమైన చెల్లింపులకు ఒక చట్టాన్ని రూపొందించిందని గవర్నర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. ప్రభుత్వం పిరికి పంద చర్యగా తాను భావిస్తున్నానన్నారు. ప్రభుత్వ స్పాన్సర్ సంఘాలు కొన్ని ఉన్నాయని ఉద్యోగస్తులలో కొన్ని సంఘాలు ఎవరు అధికారంలో ఉంటే వారికే భజన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అందుకనే ఉద్యోగుల్లో చైతన్యం నింపడం కోసం, ఇలాంటి దుర్మార్గ పనులను మరోసారి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడానికే జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగాల సంఘాల నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

వేడుకగా పురస్కారాల ప్రదానం



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు

ఏలూరు రూరల్, మే 19: పశ్చిమగోదావరి జిల్లా రచయితల సంఘం నాలుగో వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం ఏలూరు వైఎంహెచ్‌ఏ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ చరిత్రకారుడు, కవి, సాహిత్య విమర్శకుడు కొప్పర్తి వెంకటరమణ మూర్తి విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నలుగురు ప్రముఖులకు పురస్కారాలను అందజేశారు. ఎంకీ పాటల కవి నండూరి వెంకటసుబ్బారావు స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ సినీగేయ రచయిత రసరాజుకు, తొలి చరిత్రకారుడు కావలి బొర్రయ్య స్మారక పురస్కారాన్ని సామాజిక వేత్త బీకేఎస్ఆర్ అయ్యంకు, నటశేఖర బంద కనకలింగేశ్వరరావు స్మారక పురస్కారాన్ని ప్రముఖ రంగస్థల, టీవీ, సినీ నటులు పి.విజయ్‌కుమార్‌కు, చల్లపల్లి సీతాదేవి స్మారక సంగీత పురస్కారాన్ని ఏలూరు ఘంటసాల సంగీత కళాశాల అధ్యక్షురాలు రేవతి రామ్‌కుమార్‌కు ప్రదానం చేశారు. రచయితల సంఘం అధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు, తెలుగుభాష ఉద్యమకారులు, సాహితివేత్త జీవీ పూర్ణచందు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి లేళ్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి బి.నాగాస్త్రి, కె.అబ్రహం, జి.సాంబశివరావు, ప్రముఖ చరిత్ర పరిశోధకులు కె.బద్రినాథ్, వైఎంహెచ్‌ఏ ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు వై.సోమలింగేశ్వరరావు, రచయితల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెదపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో 79.4శాతం పోలింగ్

భీమవరంటౌన్, మే 19 : భీమవరం నియోజకవర్గంలో మొత్తం 253116 మంది ఓటర్లు ఉండగా 200857 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 79.4 శాతం నమోదు అయింది. జెఎల్‌బిస్కూల్‌లోను, తోకలపూడిలోను పోలింగ్‌బూత్‌లో 100శాతం ఓటింగ్ నమోదైంది.

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
వీరవాసరం మండలం				
1	అండలూరు	896	795	88.72
2	అండలూరు	873	732	83.84
3	నౌడూరు	1053	931	88.41
4	నౌడూరు	823	669	81.28
5	నౌడూరు	862	736	85.38
6	కొణితివాడ	1062	940	88.51
7	కొణితివాడ	1302	1099	84.40
8	కొణితివాడ	1180	952	80.67
9	కొణితివాడ	1293	1102	85.22
10	కొణితివాడ	961	788	81.99
11	ఉత్తరపాలెం	860	736	85.58
12	ఉత్తరపాలెం	709	614	86.60
13	నేలపోగుల	909	757	83.28
14	మడుగుపోలవరం	857	724	84.48
15	మడుగుపోలవరం	870	73	84.02
16	పంజా వేమవరం	1363	1206	88.48
17	బలుసు గొయ్యలపాలెం	680	566	83.23
18	తోలేరు	602	499	82.89
19	తోలేరు	971	871	89.70
20	వెలటూరు	1214	1044	85.99
25	తోలేరు	1083	967	89.28
26	తోలేరు	967	799	82.62
27	తోలేరు	703	610	86.77
28	తోకలపూడి	1053	961	91.26
29	తోకలపూడిపాలెం	559	559	100
30	రాయకుదురు	1252	1061	84.74
31	రాయకుదురు	1394	1147	82.28
32	రాయకుదురు	1400	1165	83.21
33	రాయకుదురు	1485	1276	85.29
34	రాయకుదురు	920	814	88.47
35	రాయకుదురు	771	719	93.25
36	రాయకుదురు	533	477	89.49
37	పెర్కిపాలెం	1325	1144	86.33
175	వీరవాసరం	1093	957	87.56
176	వీరవాసరం	1115	977	87.62
177	వీరవాసరం	1132	903	79.77
178	వీరవాసరం	1199	984	82.07
179	వీరవాసరం	1224	965	78.84
180	వీరవాసరం	1259	996	79.11
181	వీరవాసరం	1206	935	77.53
182	వీరవాసరం	1183	879	74.30
183	వీరవాసరం	1154	946	81.98
184	వీరవాసరం	792	511	64.52
185	వీరవాసరం	1233	962	78.00
186	వీరవాసరం	1240	1167	94.11
187	వీరవాసరం	502	419	83.47
188	వీరవాసరం	1034	875	84.62
189	మెంటేపూడి	610	550	90.16
190	దూసనపూడి	1051	927	88.20
191	మత్స్యపురిపాలెం	726	632	87.05
192	వీరవాసరం	641	544	84.87
225	బొబ్బనపల్లి	854	764	89.46
226	మత్స్యపురి	951	902	94.84
227	మత్స్యపురి	1296	1175	90.66
228	మత్స్యపురి	976	782	80.12
229	మత్స్యపురి	1016	922	90.75
భీమవరం పట్టణం				
38	సూర్యనారాయణపురం	1128	759	67.28
39	సూర్యనారాయణపురం	1235	781	63.23
40	సూర్యనారాయణపురం	1410	944	66.95
41	37వ సచివాలయం	1177	754	64.06
42	శివరావుపేట	1314	965	73.43
43	శివరావుపేట	1012	781	77.17
44	శివరావుపేట	1362	980	71.95
45	నెహ్రూపేట	1002	630	62.87
46	గాలిరామయ్యస్కూల్	1458	1090	74.75
47	లెప్రసీ కాలనీ	552	480	86.95
48	భవితవీలిన విద్యాకేంద్రం	1336	935	69.98
49	దుర్గాపురం	1256	910	72.45
50	దుర్గాపురం	1145	927	80.96
51	దుర్గాపురం	1288	1077	83.61
52	దుర్గాపురం	1195	909	76.06
53	దుర్గాపురం	1039	762	73.33
54	ప్రకాశ నగర్	906	718	79.24
55	రాజీవ్ స్కూల్	875	725	82.85
56	కస్తూరీబా కేంద్రం	1275	881	69.09
57	ఎస్‌సిహెచ్‌బి	1487	1112	74.78
58	ఎస్‌సిహెచ్‌బి	1336	894	66.91
59	రాజరాజేశ్వరీ స్కూల్	796	464	58.29
60	రాజరాజేశ్వరీ స్కూల్	1164	684	58.76
61	33 వార్డు సచివాలయం	828	466	56.28
62	బాలయోగి స్కూల్	1010	819	81.08
63	ఎస్‌సిహెచ్ బి స్కూల్	842	553	65.67
64	ఎస్‌సిహెచ్ బి	1474	1107	75.10
65	బదిర పాఠశాల	984	688	69.91
66	ఎస్‌సిహెచ్ బి	1069	723	67.63
67	బలుసుమూడి	1247	873	70.00
68	ఎస్‌టి కాలనీ	1223	901	73.67
69	రాజరాజేశ్వరీ స్కూల్	1008	689	68.35
70	జెఎల్‌బి స్కూల్	1291	1291	100.00
71	జెఎల్‌బి స్కూల్	737	436	54.15
72	మెంటేవారీతోట	1119	872	77.92
73	మహాత్మ గాంధీ స్కూల్	1420	1075	75.70
74	మెంటే వారితోట	1223	955	78.08
75	మెంటే వారీతోట	1299	990	76.21
76	మెంటేవారి తోట	1175	845	71.91
77	ఎస్ఎండీజీఎం స్కూల్	1063	828	77,89
78	ఎస్ఎండీజీఎంస్కూల్	1416	999	70.55
79	మౌలానాఅబుల్ కలాంస్కూల్	831	708	85.19
80	నెహ్రూనగర్	1340	1109	82.76
81	లూథరన్ హైస్కూల్	990	745	75.25
82	22 సచివాలయం	1387	940	67.77
83	లూథరన్ హైస్కూల్	1260	953	75.63
84	పసిమొగ్గల స్కూల్	1001	876	87.51
85	లూథరన్ హైస్కూల్	1349	1002	74.27
86	ఆర్‌హెచ్‌ఆర్ స్కూల్	1256	943	75.00
87	అంబేడ్కర్ స్కూల్	1315	967	73.53
88	టిఎంజీఏ స్కూల్	812	623	76.72
89	యల్లా ప్రగడ సుబ్బారావుస్కూల్	1347	950	70.52
90	లూథరన్ హైస్కూల్	1270	464	36.58
91	గాంధీస్కూల్	1275	934	73.25
92	సాగరం స్కూల్	787	653	82.97
93	20 వార్డు సచివాలయం	894	664	74.27
94	20వార్డు సచివాలయం	703	569	80.93
95	ఇంజనీరింగ్ఆఫీస్	1002	838	83.63
96	యల్లాప్రగడ స్కూల్	1168	857	73.37
97	బాలికల హాస్టల్	1283	920	71.70
98	ఎస్‌సి బాలికల హాస్టల్	1343	1023	76.17
99	23 సచివాలయం	1289	1055	81.84
100	17వార్డుసచివాలయం	1047	789	75.35
101	కలాంస్కూల్	1462	1120	76.60
102	ఎస్ఎవిసిహెచ్	1215	989	81.39
103	ఎస్ఎవిఆర్‌వీసీహెచ్ ఆర్ఎం స్కూల్	799	574	71.83
104	ఆర్‌హెచ్ ఆర్ స్కూల్	920	660	71.73
105	ఎస్‌వీబీఎస్	1142	765	66.98
106	బేతనీ ఎలిమెంట్రీ	1392	1004	72.12
107	బేతనీ ఎలిమెంట్రీ	1196	931	77.84
108	రాజరాజేశ్వరీ స్కూల్	934	775	82.97
109	యల్లాప్రగడ స్కూల్	1201	755	62.86
110	పిఎస్ఎం స్కూల్	1207	1000	82.85
111	ఫంక్షన్‌హాల్	1316	973	73.983
112	బేతనీ స్కూల్	1130	930	82.30
113	ఎస్‌యుఎస్ స్కూల్	1484	1129	77.64
114	ఎస్‌యుఎస్‌స్కూల్	1328	1073	80.79
115	ఎస్‌యుఎస్‌స్కూల్	1473	1160	78.75
116	ఎస్‌యుఎస్‌స్కూల్	932	720	77.25
117	ఇందిరాగాంధీ స్కూల్	1150	849	73.82
118	ఇందిరాగాంధీ స్కూల్	1101	853	77.47
119	పిఎస్ఎం స్కూల్	1216	910	74.83
120	ఉర్దూపాఠశాల	1362	1089	79.9
121	నెహ్రూనగర్	766	626	81.72
122	ఎఆర్‌కెఆర్ స్కూల్	1062	811	76.36
123	కలాంస్కూల్	1259	1003	79.66
124	వీర్రాజు స్కూల్	1488	922	61.96
125	ఎఆర్‌కెఆర్ స్కూల్	1033	735	71.15
126	వీర్రాజు స్కూల్	1345	974	72,41
127	ఎఆర్‌కెఆర్‌స్కూల్	657	465	70.77
128	సెంటిమేరీస్‌స్కూల్	647	500	77.27
129	సెంటిమేరీస్‌స్కూల్	1276	758	59.4
130	ఎస్‌సిహెచ్‌ఎఆర్	1001	670	66.93
131	సెంటిమేరీస్ స్కూల్	1334	953	71.43
132	సాగరం స్కూల్	1040	913	87.78
133	సాగరం స్కూల్	1458	519	35.59
134	సాగరం స్కూల్	1345	1025	76.20
135	సెంటిమేరీస్ స్కూల్	1086	713	65.65
136	ఎస్‌సిహెచ్‌ఎఆర్	891	651	73.06
137	నెహ్రూనగర్ స్కూల్	1482	1145	77.26
138	టిఎల్ఎన్ స్కూల్	1492	1117	74.86
139	బాయిస్ హాస్టల్	1284	985	76.71
140	టిఎల్ఎన్ స్కూల్	1250	927	74.16
141	బాలయోగిస్కూల్	972	772	79.42
142	అంబేద్కర్‌స్కూల్	899	752	83.64
143	బేతనీ స్కూల్	1303	962	73.82
144	టిఎస్ఎస్ స్కూల్	1314	1020	77. 62
145	అర్బన్‌హౌసింగ్ ఆఫీస్	286	252	88.11
146	ఏపీఈపీడీసీఎల్	265	211	79.62
భీమవరం రూరల్				
21	కొవ్వాడ	1150	948	82.43
22	కొవ్వాడ	1321	1126	85.23
23	నరసింహపురం	738	602	81.57
24	నరసింహపురం	1095	920	84.01
147	రాయలం	1471	1126	76.54
148	రాయలం	1363	1128	82.75
149	రాయలం	1119	900	80.42
150	రాయలం	1217	1040	85.45
151	రాయలం	1065	902	84.69
152	రాయలం	1226	1015	82.78
153	చిన అమిరం	1185	988	83.37
154	చిన అమిరం	1166	1036	88.85
155	చిన అమిరం	1117	873	78.15
156	చిన అమిరం	1181	940	79.59
157	చిన అమిరం	1138	830	72.93
158	చిన అమిరం	1155	801	69.35
159	అనాకోడేరు	1297	1116	86.04
160	అనాకోడేరు	1098	959	87. 34
161	అనాకోడేరు	670	555	82.83
162	అనాకోడేరు	1398	1249	89.34
163	పల్లెపాలెం	420	395	94.05
164	కొమరాడ	918	817	88.99
165	కొమరాడ	1027	859	83.64
166	యనమదుర్రు	1039	922	88.74
167	యనమదుర్రు	954	818	85.74
168	యనమదుర్రు	1258	1042	82.83
169	తాడేరు	1077	1004	93.22
170	తాడేరు	1121	1007	89.83
171	తాడేరు	961	814	84.7
172	బేతపూడి	926	823	88.88
173	బేతపూడి	741	642	86.64
174	బేతపూడి	1056	863	81.72
193	తుందుర్రు	643	529	82.27
194	తుందుర్రు	818	754	92.18
195	తుందుర్రు	848	718	84.67
196	తుందుర్రు	815	731	89. 69
197	తుందుర్రు	630	491	77.94
198	తుందుర్రు	827	671	81.14
199	దిరుసుమర్రు	1267	1050	82.87
200	దిరుసుమర్రు	1091	901	82.58
201	దిరుసుమర్రు	1290	1003	77.75
202	దిరుసుమర్రు	1084	864	79.70
203	దిరుసుమర్రు	1118	940	84.08
204	దిరుసుమర్రు	1126	894	79.40
205	దిరుసుమర్రు	550	458	83.27
206	గొల్లవాని తిప్ప	1112	977	87.86
207	గొల్లవాని తిప్ప	983	912	92.78
208	గొల్లవానితిప్ప	9 51	874	91.90
209	గొల్లవాని తిప్ప	1014	879	86.67
210	గొల్లవాని తిప్ప	864	734	84.95
211	గూట్లపాడు	1138	946	83.13
212	గూట్లపాడు	1138	882	77.50
213	గూట్లపాడు	1201	1074	89.43
214	కొతపూసలమూరు	1202	1064	88.52
215	కొత్తపూసలమూరు	1065	939	88.17
216	దొంగ పిండి	955	898	94.03
217	దొంగపిండి	1147	1038	90.5
218	లోసరి	873	831	95.20
219	లోసరి	451	429	95.12
220	నాగిడిపాలెం	1078	1011	93.78
221	నాగిడిపాలెం	971	882	90.83
222	దెయ్యాలతిప్ప	927	788	85.01
223	దెయ్యాలతిప్ప	773	709	91.72
224	తోకతిప్ప	1322	1182	89.41
230	వెంప	858	736	85.78
231	వెంప	965	813	84.25
232	వెంప	1240	964	77,74
233	వెంప	1171	975	83.26
234	కోమటితిప్ప	442	389	88.0
235	శ్రీరాంపురం	1010	845	83.66
		253116	**200857**	**79.40**

వైభవంగా శ్రీవారి కల్యాణం



భీమవరంలో పద్మావతి, వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు అభిషేకాలు

భీమవరం టౌన్, మే 19 : జువ్వపాలెం రోడ్డులోని పద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణం ఆదివారంనాడు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మంతెన రామ్‌కుమార్‌రాజు, అనురాధ దంపతులు, గాదిరాజు సాయికుమార్‌రాజు, గాయత్రి దంపతులచే స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెళ్లికుమార్తెలుగా అలంకారం చేశారు. ముందుగా ఉత్సవ మూర్తులకు అభిషేకాలు నిర్వహించారు.

● పట్టణంలోని 20వ వార్డులో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

చినరంగని పాలెంలో..

చినరంగనిపాలెంలో అలివేలు మంగ శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. కుక్కల కోటేశ్వరరావు-భవ్య దంపతులచే కల్యాణం అత్యంత వైభవంగా జరిగిందని దేవస్థానం నిర్వాహకులు వెంకట సుబ్బారావు తెలిపారు.



ఉప్పులూరులో చెన్నకేశవ స్వామి, అమ్మవార్లకు అలంకరణ

చెన్నకేశవ స్వామి కల్యాణోత్సవాలు

ఉండి, మే 19: శ్రీచెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి స్వామివారికి కల్యాణం జరిపారు. ఈనెల 20వ తేదీ స్వామివారికి గరుడసేవ కార్యక్రమం జరుపుతారు. 22న హనుమ వాహనసేవ, స్వామివారికి తెప్పోత్సవం కార్యక్రమాలు జరుగుతాయి. 23న సాయంత్రం రథోత్సవం జరుగుతుంది. 24న అఖండ అన్నసమారాధన ఉంటుందని తెలిపారు. ప్రతీరోజు స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

కోటి జన్మల ఫలం అతిరాత్ర మహాయాగం

భీమవరం టౌన్, మే 19: కోటి జన్మల ఫలం అతిరాత్ర మహా యాగమని, యజ్ఞ యాగాలతో లోకశాంతి అని యజ్ఞ కర్తలు జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ, ధూళిపాళ లలిత శాస్త్రి, కర్ణాటక ఋత్వికులు సాకేత్ శర్మ, కేశవ్ శర్మ, తూర్పు గోదావరి జిల్లా ముక్కామల పీఠాధిపతి శ్రీ శ్రీధర స్వామి, చిక్కాల గ్రామంలోని లలితా పీఠం పీఠాధిపతి ర్యాలీ కృష్ణప్రసాద్ అన్నారు. భీమవరం డీఎన్నార్ కళాశాలలో జరుగుతున్న అతిరాత్ర మహాయాగాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. యాగంలో భాగంగా 108 మంది రుత్వికులచే కోటి గాయత్రీ జపాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇటువంటి మహా యజ్ఞాలతో పూర్వం వైభవంగా నిర్వహించే వారని, యజ్ఞ యాగాలతో లోకశాంతి అని అన్నారు. గాయత్రీ ఉపాసకులు మిర్తిపాటి వెంకటరామయ్య మాట్లాడుతూ గాయత్రీ మంత్రం పవిత్రమైనదని, ఒక్కసారి గాయత్రి మంత్రం జపిస్తే జీవితానికి సార్థకత చేకూరుతుందని, కోటి గాయత్రి యజ్ఞంతో ఈ చుట్టూ పక్క ప్రాంతాలన్నీ సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు. గూడూరి ఉమాబాల దంపతులు, కోళ్ల నాగేశ్వరరావు, వడుపు గోపి, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, నడింపల్లి బంగార్రాజు, నరహరిశెట్టి కృష్ణ , తాడిమళ్ళ గిరి పాల్గొన్నారు

పెనుగొండలో వర్షం

పెనుగొండ, మే 19: మండలంలో ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విపరీతమైన ఎండ కాచి మధ్యాహ్న సమయంలో ఆకాశం మబ్బులు కమ్మి కుండపోత వర్షం కురవడంతో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆయా గ్రామాల్లో రోడ్లన్ని కొద్ది సేపు నీటితో నిండిపోయాయి.

యూత్ హాస్టల్స్ చార్ ధామ్ యాత్ర

భీమవరం టౌన్, మే 19 : స్థానిక యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భీమవరం యూనిట్‌కు చెందిన 24 మంది సభ్యులు శనివారం రాత్రి టౌన్ రైల్వే స్టేషన్ నుంచి చార్‌దామ్ యాత్రకు బయలుదేరారు. ఈ నెల 21 నుంచి వచ్చేనెల 1 వరకు 11 రోజుల పాటు కొనసాగే ఈ యాత్ర అత్యంత క్లిష్టమైన, ఈ సాహసోపేతమైన యాత్ర విజయవంతం కావాలని యూనిట్ చైర్మన్, ప్రొఫెసర్ మట్లపూడి సత్యనారాయణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూనిట్ కార్యదర్శి నందమూరి రాజేష్ , జానపాటి మధుసూధనరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిమ్మలను కలిసిన కూటమి నాయకులు

పాలకొల్లు టౌన్, మే 19: టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే రామానాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 4న వచ్చే ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యే నిమ్మల భారీ మెజార్టీతో గెలిపిస్తారంటూ పార్టీల నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందచేసి సంతోషాన్ని పంచుకుంటున్నారు. రాష్ట్రంలో కూటమి అధికారం చేపట్టబోతుందని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందంటూ ఆయన దగ్గర పార్టీల నాయకులు చెప్పి ఆనందం వ్యక్తం చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే రామానాయుడు తనను కలిసిన పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వాస్తవ విరుద్ధ వీడియోలపై చర్యలు తప్పవు: కలెక్టర్

భీమవరం టౌన్, మే 19 : రిజర్వు ఈవీఎంలు వాహనంలో తీసుకురావడంపై ఏర్పడిన గందరగోళ పరిస్థితిని జిల్లా కలెక్టర్ మే 13న స్వయంగా ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్దకు వచ్చి సంబంధిత పార్టీ ప్రతినిధులకు వివరణ ఇచ్చి ప్రజాప్రతినిధులను సంతృప్తిపరచినప్పటికీ ఆనాటి వీడియోను మరలా సోషల్ మీడియాల్లో పోస్టుచెయ్యటం సరైనది కాదని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఈ విషయంపై ఆదివారంరాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆనాటి వీడియోను నేడు మళ్లీ సోషల్ మీడియాలో పోస్టుచేస్తూ ప్రజలను, పార్టీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే వారిపై తగు విచారణ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

భీమవరం అర్బన్, మే 19: విద్య ద్వారానే పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని జిల్లా మానవతా సంస్థ అధ్యక్షులు తాడేపల్లి మోహనరావు, బుద్ధరాజు వెంకటపతిరాజు పేర్కొన్నారు. భీమవరం మానవతా సాంఘిక సేవా సంస్థ మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణం, మండల స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్‌లోని పదవ తరగతిలో ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో నిర్వహించారు. డైరెక్టర్ ఇందుకూరి ప్రసాదరాజు, మానవతా సంస్థ సభ్యులు కారుమూరి నరసింహమూర్తి, రామకృష్ణ, సీతారామరాజు, చేకూరి ఝాన్సీ, అల్లు శ్రీనివాస్, దీప్తి, జేమ్స్, బాలోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాలకోడేరు: వాసవీ మాత జయంతి సందర్భంగా శృంగవృక్షంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో 10వ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సత్కరించే కార్యక్రమాన్ని ఆదివారం ఆర్యవైశ్య సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా శృంగవృక్షం హైస్కూల్‌లో చదువుతూ మండలంలోనే ప్రథమ స్థానం సాధించి ముగ్గళ్ళ జశ్వంత్, ద్వితీయ స్థానం సాధించిన లోకేష్, రాజశేఖర్, కృష్ణమూర్తి, కూర్మా సంతోష్‌ని సన్మానించారు. అదే విధంగా ఇంటర్‌లో రాణించిన సుదీప్తిని కూడా అభినందించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గ్రంధి రాజ, ప్రధాన కార్యదర్శి సోమురామకృష్ణ, అత్యం వాసు, పూర్ణారావు, యానదిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సేవా కార్యక్రమాలు

పాలకోడేరు, మే 19: వాసవిమాత అడుగుజాడల్లో మనమందరం నడవాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల సుబ్రహ్మణ్యం ఉద్బోధించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాత పుట్టిన రోజు సందర్భంగా శృంగవృక్షంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రసాదాలతో పాటు పేదలకు సేవా కార్యక్రమాలు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి కె.రఘు, రంగా, సోము వెంకటరావు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధిరాజ, సోము రామకృష్ణ, పూర్ణారావు, యానాదిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

రాట్నాల శ్రీనివాస్‌కు అభినందన

భీమవరం టౌన్, మే 19 : భీమవరం నియోజకవర్గంలో తన విజయానికి రాట్నాల శ్రీనివాస్ ఎంతో కృషిచేశారని జనసేన అభ్యర్థి అంజిబాబు అభినందించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అంజిబాబు మాట్లాడుతూ ఎన్నికల గుర్తు గ్లాసును ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా కార్యకర్తలు, వీరమహిళలతో పట్టణంతోపాటుగా మండలంలో కూడా శ్రీనివాస్ ప్రచారం చేశారని అన్నారు.

క్రికెట్ విజేత తాళ్ళపాలెం జట్టు

పెనుగొండ, మే19: దేవ గ్రామంలో పది రోజులుగా జరుగుతున్న అంబేడ్కర్ అండర్ -17 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో తాళ్ళపాలెం జట్టు గెలుపొందింది. విజేతకు మొదటి బహుమతిని దేవ ఉపసర్పంచ్ సాకా సుబ్రహ్మణ్యం రూ.3 వేలు బహుమతిని స్పాన్సర్ చేశారు. రెండవ బహుమతిని రూ.1500 గ్రామానికి చెందిన సబ్బితి జీవన్ రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, నేలపూడి చినబాబు, దొడ్డి చంటి, పాలపర్తి సుమంత్, గూనపాటి చిట్టిబాబు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

ఛిద్రం అవుతున్న రహదారులు.. చెరువులుగా మారుతున్న పొలాలు



నవుడూరు గరువు రోడ్డులో తవ్విన వరి చేను.. నవుడూరు గరువులో చేపల చెరువులుగా తవ్వుతున్న వ్యవసాయ భూములు



మొగల్తూరు, మే 19: మండలంలో వ్యవసాయ భూములను ఎటువంటి అనుమతి లేకుండా చేపల చెరువులుగా తవ్వేస్తున్నారు. కేపీపాలెం, పేరుపాలెం, కొత్తోట, కాళీపట్నం గ్రామాల్లో సరుగుడు, సపోటా, మామిడి తోటలతో పాటు వ్యవసాయ భూములున్న రామన్నపాలెం, శేరేపాలెం, మొగల్తూరులోని పలు గ్రామ సచివాలయాల పరిధిలో వ్యవసాయ భూములు చేపల చెరువులుగా ఎటువంటి అనుమతి లేకుండా తవ్వేస్తూ మట్టిని లక్షలాది రూపాయలకు విక్రయిస్తున్నారు. మొగల్తూరు మండలంలోని పలు గ్రామాల మీదుగా జాతీయ రహదారి విస్తరించడంతో రహదారి వెంబడి స్థలాల పూడికతో పాటు, నిర్మాణాలు పెరగడంతో మట్టికి మంచి డిమాండ్ ఏర్పడింది. దీంతో వరి సాగు చేసి నష్టాలు చవి చూసే బదులు చెరువులుగా మార్చివేస్తే ఎకరాకు రూ.40వేలు నుంచి రూ.80 వేలు వరకూ లీజు వస్తుండటంతో రైతులు తమ చేలను తవ్వించి మట్టి అమ్ముకుంటూ చెరువులను లీజుకు ఇచ్చేస్తున్నారు.

చూసిచూడనట్టుగా అధికారులు

ఎన్నికల విధుల నేపథ్యంలో రెవెన్యూ అధికారులు దిగువ సిబ్బందిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో దిగువ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ చెరువులు తవ్వుతున్నా చూసి చూడనట్టు వదిలేస్తున్నారు.

అధ్వానంగా మారిన రహదారులు

మట్టి, ఇసుక లోడు ట్రాక్టర్‌లు, లారీలు అతివేగంతో ప్రయాణిస్తుండటంతో రహదారులపై మట్టి పడి రోడ్లు ఛిద్రంగా మారుతున్నాయి. మొగల్తూరు మండలంలోని కోట రోడ్డు, నవుడూరు గరువు రోడ్డు, కొత్తపాలెం-శేరేపాలెం రోడ్డు, పేరుపాలెం, కెపిపాలెం, కొత్తోట, కాళీపట్నంలోని పలు రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. దీంతో గ్రామస్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి

నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు తీసుకుని మట్టి తవ్వుకోవల్సి ఉంది. అతి లోతుగా తవ్వేస్తూ మట్టి విక్రయిస్తూ లక్షలాది రూపాయలు దళారులు గడిస్తున్నారు. ఎటువంటి అనుమతి లేకుండా ఇష్టాను సారంగా మట్టి తవ్వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కేవలం ఫిర్యాదు చేసిన సందర్భంలోనే ఎస్ఈబి అధికారులు సోదాలు చేస్తున్నారే కాని పర్యవేక్షణ ఉండటం లేదని తీర గ్రామాల ప్రజలు చెబుతున్నారు.

ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి

నరసాపురం టౌన్,మే 19: పట్టణంలోని వాసవిక్లబ్ గోల్డ్, వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ, చీర, సారె సమర్పించి పూజలు నిర్వహించారు. ఆనంతరం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రసాద్, నానాజీ, సలాది శ్రీనివారావు, సుబ్రహ్మణ్యం, నాగలక్ష్మి పాల్గొన్నారు.

పడాలలో బలుసులమ్మ జాతర

తాడేపల్లిగూడెం రూరల్, మే 19: తాడేపల్లిగూడెం మండలం పడాలలో బలుసులమ్మ జాతర వేడుకలు ఆదివారం నైవేద్యాలతో ముగిశాయి. ఉదయం నుంచి అమ్మవారికి గ్రామస్థులు నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. బంధువులు, స్నేహితులకు అమ్మవారి ప్రసాదం అందించారు.

వీర పేరంటాలమ్మకు ప్రత్యేక పూజలు



ఉండి, మే 19: శ్రీ వీరపేరంటాలమ్మ ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో అమ్మవారి ఆలయానికి భక్తులు ఆయా ప్రాంతాలు నుంచి విచ్చేశారు. అమ్మవారిని దర్శించుకున్నారు. ఉండి మండలంలోని మహదేవపట్నం, చిలుకూరు, భీమవరం, ఆకివీడు ప్రాంతాలు నుంచి అమ్మవారి ఆలయానికి భక్తులు విచ్చేసి పూజలు చేసి మొక్కుబడులను చెల్లించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రుద్రరాజు ఫణికిశోర్ పర్యవేక్షించారు.

ఫంక్షన్ హాలు ప్రారంభం



ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న నగర పంచాయతీ చైర్మన్ హైమావతి

ఆకివీడు, మే 19: ధర్మాపురంలో సీబీసీఎన్‌సీ చర్చి ప్రక్కన స్థానికులు, దాతలు సహకారం రూ.40లక్షలతో నిర్మాణం చేసిన నూతన ఫంక్షన్ హాల్‌ను ఆదివారం నగరపంచాయతీ చైర్మన్ జామి హైమావతి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ధర్మాపురం ఆడపడుచులకు చీరలు, ప్రజలందరికీ భోజనాలు పెట్టారు. కార్యక్రమంలో సంఘకాపరి జార్జ్, సంఘ సీఆర్ సుందరరావు, కౌన్సిలర్లు జాన్‌వెస్లీ, గేదెల అప్పారావు, దొడ్డి జగదీష్, పడాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అన్నసమారాధన

ఆకివీడు, మే 19: పెదకాపవరం పల్లాలమ్మ జాతర ముగింపు సందర్భంగా ఆదివారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు పల్లాలమ్మను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నిర్వాహకులు మహిళలకు పసుపు-కుంకుమ, గాజులు అందజేశారు.

వేసవి శిక్షణ

ఆకివీడు, మే 19: ఆకివీడు మాదివాడ శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగ ంగా ఆదివారం ఇంగ్లీషు మాట్లాడడం, యోగా చేయించడం, కథలు చెప్పడం జరిగింది. కార్యక్రమంలో లాయర్ నెల్లి సతీష్, లైబ్రేరియన్ పార్వతి పాల్గొన్నారు.



భీమవరంలో పుచ్చలపల్లి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

చిరస్మరణీయుడు పుచ్చలపల్లి

నరసాపురం టౌన్, మే 19: పేద ప్రజల గుండెల్లో పుచ్చలపల్లి సుందరయ్య చిరస్మరణీయంగా నిలుస్తారని సీపీఎం నాయకులు అన్నారు. ఆదివారం మీరా గ్రంథాలయంలో సుందరయ్య వర్థంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదరికం, దోపిడి నుంచి పేదలను విముక్తి చేయడానికి జీవితాన్ని అంకితం చేసిన మచ్చలేని మనిషిగా సుందరయ్య నిలిచారన్నారు. కార్యక్రమంలో కవురు పెద్దిరాజు, పి.నారాయణరావు, ఎం.త్రిమూర్తులు, పి.రాము, సాగర్ పాల్గొన్నారు.

భీమవరం అర్బన్: ప్రజా సమస్యల పరిష్కారానికి సుందరయ్య పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్ర పటం వద్ద సీపీఎం నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుందరయ్య జీవిత విశేషాలను కార్మిక వర్గంతో పంచుకున్నారు.

తణుకు: సమ సమాజం కోసం జీవితాంతం కృషి చేసిన సుందరయ్య సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పీవీ ప్రతాప్ అన్నారు. సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరవీరుల భవనం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. సీపీఎం నాయకులు గార రంగారావు, అజయకుమారి, కామన మునిస్వామి, నర్సింహారావు, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: పుచ్చలపల్లి సుందరయ్య జీవితం భావితరాలకు ఆదర్శనీయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్థంతిని ఆదివారం పలు గ్రామాల్లో నిర్వహించారు. 1934 నెల్లూరు జిల్లా అలగానిపాడులో మొదటి కూలీల సంఘం ఏర్పాటు చేసిన ఘనత సుందరయ్యకు దక్కిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పీడిత ప్రజల సమస్యలపై పోరాడిన యోధుడని కొనియాడదారు. తన యావదాస్తిని ప్రజలకు అంకితం చేసిన మహనీయుడన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెంటపాడు: భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదలకు అండగా నిలిచిన కమ్యూనిస్టు ఉద్యమకారుడు పుచ్చలపల్లి సుందరయ్య సేవలు చిరస్మరణీయమని సీపీఎం జిల్లా సెక్రటరీ సభ్యుడు చింతకాయల బాబూరావు అన్నారు. ఆదివారం పెంటపాడు ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చిర్లా పుల్లారెడ్డి, దూలం ప్రసాద్, బంకూరు నాగేశ్వరరావు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర: కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్యకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, పార్టీ నాయకులు ఆకుల హరే రామ్, సుబ్బరాజు కార్మికులు సానుభూతిపరులు నివాళులర్పించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి చింతపల్లి లక్ష్మి కుమారి తెన్నేటి ఆంజనేయులు, బొంతు ఏడుకొండలు, భాస్కర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

త్వరలో మత్స్యకారులకు భృతి

నరసాపురం రూరల్, మే 19: ఎన్నికల కోడ్ నేపథ్యంలో మత్స్యకారులకు అందించాల్సిన జీవన భృతి త్వరలో అందిస్తామని ఆశాఖ అధికారి భారతి తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 1630 మంది సముద్రపు వేట సాగించే మత్స్యకారులు ఉన్నారన్నారు. కొత్తగా మరో 100 మంది మత్స్యకారులు రిజిస్టర్ చేయించుకున్నారన్నారు. వీరి వివరాలను ప్రభుత్వానికి నివేదించామన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే వారి ఖాతాల్లో సొమ్ము జమ అవుతుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మొగల్తూరు, మే 19: మొగల్తూరు సబ్ స్టేషన్ పరిధిలో గల మొగల్తూరు, రామన్నపాలెం గ్రామాలకు సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో డీఈ సురేష్ కుమార్ తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో అదనపు 11 కేవీ లైన్ ఏర్పాటు చేసే నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం



తణుకు, మే 19: జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని జూనియర్ ఎన్టీఆర్ జిల్లా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలోని సింహాద్రి చారిటబుల్ ట్రస్టు తరపున పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం అందించారు. ఆదివారం తణుకు పట్టణానికి చెందిన అంగరాజు శ్రావణికి రూ. 25 వేల ఆర్థిక సాయం అందించారు. ఫ్యాన్స్ కన్వీనర్ చవకుల శ్రీనివాసు, తణుకు టౌన్ తాలుకా ప్రెసిడెంట్ నల్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాటిళ్ళలో పెట్రోల్ విక్రయిస్తే చర్యలు

పెంటపాడు, మే 19: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వచ్చే నెల 10వ తేదీ వరకు మండలంలోని ఏ పెట్రోల్ బంకులోను బాటిళ్ళలో పెట్రోల్ పోసి విక్రయించ కూడదని నోటీసులు ఇచ్చినట్లు పెంటపాడు ఎస్ఐ శీలం శంకర్ తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.